క్లుప్తంగా

శాంతిభద్రలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



నర్వ: మండలంలోని ప్రజలు శాంతిభద్రతలతో సుభిక్షంగా ఉండాలని ఎస్‌ఐ సీహెచ్. కురుమయ్య అన్నారు. శనివారం పెద్దకడ్మూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రహ్లాద్‌రావు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తగాదాలకు పోకుండా శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక..



మక్తల్: మండలంలోని సోమేశ్వరన్‌బండ గ్రామానికి యువకులు, కార్యకర్తలు శనివారం నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డి సమక్షంలో చేరారు. అనంతరం వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో అంజనారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మక్తల్: పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలన్నారు. అనంతరం వారిని కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షుడు సోంశేఖర్‌గౌడ్, కన్వీనర్ కర్నిస్వామి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రేచింతల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, విజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలుచేయాలి



అమరచింత: రాజ్యాంగ పరిరక్షణతో పాటు ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాల్లో సైతం దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జీఎస్ భవన్‌లో శనివారం దళిత మండల సమ్మిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, డీహెచ్‌పీఎస్ సంఘాల నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్‌తో డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మణిపూర్, ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలు, దళితులు, ఆదివాసీలపై దమనకాండ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి రాష్ట్రపతికి అందజేస్తామన్నారు. తమ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించే సదస్సును జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాల నుంచి తరలిరావాలని కోరారు.

ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే వాహనాలతో పాటు, ఎన్నికలలో ఉపయోగించే అన్ని వాహనాలకు తప్పనిసరిగా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ అధికారి జారీ చేసిన అనుమతి పత్రం తప్పనిసరిగా ఉంచుకోవాలని మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు కుందన్‌యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్‌లో ఓ పార్టీకి చెందిన ప్రచార వాహనం ఆపి అనుమతి పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ తదితర వివరాలను పరిశీలించారు. అనుమతి పత్రాలు లేకుండా వాహనాలు తిరిగితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ నిర్వహణకు సంబంధించి జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు తేజస్వితో కలిసి సమీక్షించిన తర్వాత, ఐడీఓసీ లోనే ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది లక్ష్మీపతిగౌడ్

నారాయణపేట రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది లక్ష్మీపతిగౌడ్, డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు దత్తత్రేయ అన్నారు. మండలంలోని కోటకొండ, తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో శనివారం జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు ఇరువురి తల్లిదండ్రులు, పెళ్లికిహాజరైన అందరిపై కేసులు నమోదవుతాయన్నారు. మహిళలు, బాలికల రక్షణకు వివిధ రకాల చట్టాలు అందుబాటులో ఉన్నాయని, బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రైతులు సైతం నకిలీవిత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి మోసపోరాదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యానికి అమ్ముడుపోకుండా స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరీ, బాలరాజు, నారాయణ, సుకన్య, రజిని, సౌభాగ్యమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కోటకొండ సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

నారాయణపేట: మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ధన్వాడ, మరికల్ మండలాల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మిషన్‌కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరణ చేయడంతో జలకళతో కళకళలాడుతున్నాయన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉచితంగా చేపలను పంపిణీ చేసిన ఘనత దేశంలో కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసే పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ధన్వాడ మండలం మందిపల్లికి చెందిన కృష్ణయ్య వారి 220 మంది అనుచరులు, కంసాన్‌పల్లికి చెందిన 165 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, దామరగిద్ద మండలం వత్తుగుండ్లకి, దాదాపు 175మంది అనుచరులతో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే బాపన్‌పల్లికి చెందిన బీజేవైఎం నాయకుడు న్యాయవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 150మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ సరాఫ్‌నాగరాజు, రాములు, నర్సింహులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

చిన్నారులకు అభినందన

నారాయణపేట రూరల్ : ఫోనిక్స్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు గణితంలో చక్కటి ప్రతిభ కనబర్చడంతో వారిని శనివారం లయన్స్‌క్లబ్ డిస్టిక్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్ అభినందించారు. అబాకస్‌లో శిక్షణ పొంది గిన్నిస్ రికార్డు సాధించడంపై నిర్వాహకురాలు రీతును సన్మానించారు. అదేవిధంగా గణిత టాపర్లు మధుసూదన్, సాంతియా, సుభాష్, లోహడెలను సత్కరించడంతోపాటు ఉన్నత చదువులకు అయ్యే ఖర్చులను లయన్స్‌క్లబ్ బరిస్తుందని హామీ ఇచ్చారు. ఇలాంటి శిక్షణ వెనకబడిన నారాయణపేట ప్రాంతంలో ఉండటం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు శిక్షణ పొంది ప్రపంచస్థాయిలో రికార్డులు నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు గీత, గోపాల్, జీవెనర్, షీల్‌కుమార్, సురేష్, సతీష్, దేవేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న లయన్ గవర్నర్

గోవా మద్యం పట్టివేత



కృష్ణా: మండల సరిహద్దులో చెక్‌పోస్టులో శనివారం సాయంత్రం ఎక్సైజ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో గోవా నుంచి తీసుకొచ్చిన 17.46 లీటర్ల మద్యం లభించిందని, దాని విలువ దాదాపు రూ. 35వేల వరకు ఉంటుందని ఎక్సైజ్ సీఐ శిల్పాతెలిపారు. అదేవిధంగా నిందితుడిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని, మద్యంతోపాటూ మాదక ద్రవ్యాలు, డబ్బురవాణ కాకుండగా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సయ్యద్‌బాష, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

నర్వ: రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పోలీస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి, సీతాదయాకర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని చిట్యాలకు చెందిన బీజేపీ ఎంపీటీసీ రాంలింగప్ప వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో కష్టపడి విజయం సాధించేందుకు కృషిచేయాలన్నారు. బీసం చెన్నయ్యసాగర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శరణప్ప, బల్‌రాంగౌడ్, వివేక్‌వర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన పలువురి నాయకులు సమక్షంలో 200మందికిపైగా కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుడు కుంభం శివకుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకిఆహ్వానిస్తున్న వాకిటి శ్రీహరి, సీతాదయాకర్‌రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్‌లో శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మొదటి బహుమతిని స్వయంగా ఎమ్మెల్యే ఇస్తున్నట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, డాక్టర్ బాల్‌రాజ్, హన్మంత్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, సురేష్, ఈశ్వర్‌యాదవ్, బస్వరాజ్, సమరసింహారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి..

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని భూత్పూర్ రిజర్వాయర్ మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఆనంద్‌శేఖర్ బీజేపీ నుంచి ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, రాఘవేందర్ రెడ్డి, చెన్నయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



మద్దూరు: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లు పోలీసులు పట్టుకొని శుక్రవారం పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసులు నమోదుచేసినట్లు ఎస్‌ఐ సురేష్ శనివారం తెలిపారు. కొత్తపల్లి మండలంలోని లింగల్‌చేడ్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా కొత్తపల్లి వద్ద పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గొల్ల చిన్న మొగులప్ప, అంజప్ప, భీమప్ప, గొల్ల మహేష్, నర్సింహ, మధుసూన్‌రెడ్డికి చెందిన ట్రాక్టర్లను సీజ్‌చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

నారాయణపేట/ ధన్వాడ: తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రతంగ్‌పాండురెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.. బీఆర్ఎస్‌కు 9సంవత్సరాల అధికారం అందించాం, కాని మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను అప్పులతెలంగాణ చేశారన్నారు. ప్రపంచదేశాలలో భారతదేశాన్ని ఉన్నతస్థాయికి ప్రధాని మోదీ తీసుకెళ్లారని, ఇప్పుడు అన్నిదేశాల కంటే ఇండియా శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి కృష్ణ సావద్కర్, రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగూరావు నామాజీ, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, మహబూబ్‌అలీ, దళిత మోర్చా నాయకులు టి. ఆశప్పా, గోవా ఎమ్మెల్యే కృష్ణసరంగ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, పంది రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రతంగ్‌పాండురెడ్డి

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

మాగనూర్: మండల పరిధిలోని నేరడగం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జస్వంత్, పరమేష్ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్‌పోటీలో రాష్ట్రస్థాయి క్రీడాలకు ఎంపికైనట్లు పీఈటీ శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శనివారం జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మినీస్టేడియంలో జరిగిన పోటీలో పాల్గొని ఉత్తమప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 5, 6వ తేదీలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ క్రీడలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు పీఈటీ గోపాలం, హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో సర్పంచ్ అశోక్‌గౌడ్ ఉపాధ్యాయులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నారాయణపేట రూరల్: ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలంలోని కంసాన్‌పల్లికి చెందిన మహేష్ పనిపై వెళ్లి శనివారం రాత్రి 10 గంటల సమయంలో తన బైక్‌పై సొంత ఊరికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నారాయణపేట మండలం బొమ్మన్‌పాడు సమీపంలోని యాతబ్‌కుంట దగ్గర ఎదురుగా వస్తున్న డీజే వాహనం ప్రమాద వశాత్తు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ తలకు తీవ్ర గాయాలై రక్తస్రావంతో సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు శవాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



పేటలో ఎస్ఆర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న సతీమణి స్వాతిరెడ్డి



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో శనివారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి తరపున ఆయన సతీమణి స్వాతిరెడ్డి ఇంటి ప్రచారం చేశారు. మరోసారి ఎస్ఆర్‌రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

దామరగిద్ద: కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డిని గెలిపించుకుందామని మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సప్ప, ఈదప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, తిప్పన్న, కిషన్‌రావు, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శరణప్ప, బసంత్‌రాజ్, అశోక్‌గౌడ్, కృష్ణయ్య, కిష్టారెడ్డి, అంజి, రాజు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని శనివారం వారు ఇంటింటి ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు తిరుపతయ్య సురేఖ, రాజేష్, రామస్వామి, బసంత్, పూల్లయ్యగౌడ్, బాలకిష్ణ, రాములు, కృష్ణయ్య, గోపాల్ పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని దమ్‌గాన్‌పూర్‌లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేవారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గ్రామానికి చేసిన సేవలు, అభివృద్ధిని వివరిస్తూ, బీఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. విజయభాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కిష్టప్ప, ఖలీల్, చంద్రప్ప, దాసు, కాశప్ప, నర్సప్ప పాల్గొన్నారు.

ఊట్కూరు: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గంలో మరోమారు గులాబీజెండాను ఎగరవేద్దామని యువనాయకులు చిట్టెం చాణిక్యరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు.. శ్రీనివాస్, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అరవింద్‌కుమార్, లక్ష్మారెడ్డి, రవిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

మక్తల్: పట్టణంలో నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మైదానంలో షూటింగ్ బాల్ క్రీడలకు పలువురు బాలబాలికలు ఎంపికయ్యారని రిటైర్డు పీఈటీ గోపాలం శనివారం విలేకరులకు చెప్పారు. వీరు ఆది, సోమవారాల్లో తొర్రూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో తాన్‌సింగ్, ఆంజనేయులు, అంబ్రేవస్, రమేష్‌కుమార్, శ్రీవాణి, లక్ష్మి, శ్రీలత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఆత్మకూర్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 11న హైదరాబాద్‌లో తలపెట్టిన విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్జపాగ లక్ష్మణ్ కోరారు. శనివారం పట్టణంలో మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దండుశ్రీను, అజ్జపాగ మాసన్న, కట్టెలమిషన్ రాజు, గాలి పంపు శ్రీను, కర్రె శ్రీను, జానకీరాం, సోంబాబు, బోరెల్లి రాము, రేవల్లి శ్రీను, తదితరులు ఉన్నారు.

బోయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లిలో శనివారం బోయ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చిన్న నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా గామిలే పవన్ కుమార్, కోషాధికారిగా గుజ్జల నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా బద్రి తిమ్మప్ప, బాల్‌నర్సింహులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్త సభ్యులకు ప్రతిజ్ఞ చేయించి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు తిర్మలయ్య, నీరజ్, యాదయ్య ఆశప్ప పాల్గొన్నారు.

గడప గడపకూ కాంగ్రెస్

నారాయణపేట/నారాయణపేట రూరల్: నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని సాయివిజయకాలనీలోని సాయినాథుడిని దర్శించుకున్నారు. అనంతరం గాంధీనగర్‌లో గడపగడపకు తిరిగి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, తండ్రి కాంగ్రెస్ మాజీ రాష్ట్ర నాయకులు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి ఆశయసాధనకు తనవంతు కృషిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమారెడ్డితో కలిసి శనివారం రాత్రి మండలంలోని కోటకొండలో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు.. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, కౌన్సిలర్ సలీం, ఎడ్ల రాజు నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని కొత్తపల్లి, గురువలింగంపల్లి, వర్కూర్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. చేయాలని కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, నర్సింహారెడ్డి, రవీందర్, ముస్తిలక్ష్మణ్, కృష్ణయ్య, గుండప్ప, రాకేష్, ముద్ది రాములు, ఆనంద్, నరేష్, నాగరాజ్, నర్సింహులు పాల్గొన్నారు.

మరికల్: కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డి విజయం సాధించాలని మండల నాయకులు శనివారం మండలంలోని గజ్జలమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ. పర్ణికారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సూర్యమోహన్, రామకృష్ణ, హరిష్, రఘు, సత్యన్న, రాజు చెన్నారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



కోటకొండ రోడ్ షోలో మాట్లాడుతున్న చిట్టెం పర్ణికారెడ్డి

రేపు కేసీఆర్ సభకు తరలిరండి

ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మక్తల్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు. శనివారం మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణం, గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారుశ్రీను, జెడ్పీటీసీ శివరంజని, శ్రీధర్‌గౌడ్, కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్ పాల్గొన్నారు.